RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి50 పేజీలు 04 సోమవారం 04 ఆగస్ట్ 2025


# పథకాలకు అప్లయ్ చేసుకునే ఛాన్స్



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో నూతనంగా రేషన్ కార్డులు పొందిన వారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులు పొందిన వారికి ఉచిత విద్యుత్తు, రాయితీపై గ్యాస్ సిలిండర్ తదితర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించనున్నాయి.పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించింది. 10 ఏళ్లుగా రేషన్‌కార్డులు మంజూరు కాకపోవడంతో గత, ప్రస్తుత ప్రభుత్వంలో పలు పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు. ప్రస్తుతం వారికి రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో లబ్ధిదారుల్లో కొత్త ఆశలు చిగురించాయి. వీరితోపాటు గతంలో రేషన్ కార్డు కలిగి ఉండి పథకాలు పొందనివారు సైతం వాటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు పురపాలక ఆఫీసులు, ఎంపీడీవో(మండల్ పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్) కార్యాలయాల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేశారు.గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన మండల పరిషత్తుకార్యాలయాల్లో(ఎంపీడీవో ఆఫీస్), పట్టణాల్లోని లబ్ధిదారులుమున్సిపల్ కార్యాలయాల్లో సంప్రదించాల్సి ఉంటుంది.



## బనకచర్లపై ఎంతవరకైనా పోరాడతాం

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాల మేరకే బనకచర్ల అనుమతులను సీడబ్ల్యూసీ, గోదావరి నదీ యజమాన్య బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ తిరస్కరించాయన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ అభ్యంతరాలతో కేంద్రం పర్యావరణ అనుమతులు నిలిపివేసిందన్నారు.



## పదవి మారినా నేను మారను

మన సాక్షి గొంతుక డెస్క్ "కేంద్ర మంత్రిగా ఉన్నా లేకున్నా నేను మారను. నేను ప్రజల మనిషిని. నాపై వచ్చే అవాస్తవాలను ప్రచారం చేయొద్దని కోరుతున్నా" అంటూ బండి సంజయ్ స్పష్టంగా చెప్పారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో తనను మంత్రి పదవి నుంచి తొలగించారని, తానే రాజీనామా చేశానంటూ జరుగుతున్న ప్రచారాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. అవన్నీ అవాస్తవాలేనని ఖండించారు.

## నువ్వో లిల్లీపుట్..

### ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



మన సాక్షి గొంతుక డెస్క్ కవిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి.కవిత ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై నల్గొండకు చెందిన నేత వ్యాఖ్యలు చేయడం వెనకాల బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేత ఉన్నారని బాంబు పేల్చారు. అంతే కాకుండా.. నల్గొండలో పార్టీ ఓడిపోవడానికి కారణమైన వ్యక్తి ఈ రోజు నా గురించి కాంట్రవర్సీగా మాట్లాడితే.. బీఆర్ఎస్ సోదరులు స్పందించక పోవడం బాధకరమన్నారు. ఒక ఇంటి ఆడబిడ్డను పట్టుకుని మాట్లాడుతుంటే.. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.తన లెటర్ లీకేజీ వెనుకాల కూడా కొంత మంది కుట్రలు ఉన్నాయన్నారు. జగదీష్ గతంలో కవితపై చేసిన వ్యాఖ్యలపై కవిత కౌంటర్ లు ఇచ్చారు . కేసీఆర్ పెట్టిన దయ వల్ల పార్టీలో ఉన్న విషయం గుర్తు పెట్టుకొవాలన్నారు. నల్గొండలో పార్టీ ఓటమికి కారణమైన లిల్లిపుట్ నేత తన గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. తనకు సీఎం రమేష్ తెలుసని.. ఇలాంటివన్ని బైటికొస్తాయని, ఇంటి ఆడబిడ్డమీద నీచమైన మాటలు మాట్లాడి బహిర్గతం చేసి, దీనిపై రాజకీయాలు చేస్తున్న వారి విషయాలు బైటకు వస్తాయన్నారు.

## గుడికి వెళ్తున్న 11 మంది దుర్మరణం

మన సాక్షి గొంతుక డెస్క్ ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఓ భయంకరమైన రోడ్డు ప్రమాదంలో బొలెరో వాహనం కాలువలో పడిపోవడంతో దాదాపు 11 మంది ప్రాణాలు కోల్పోయారు





## జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరాలి'

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. మాజీ సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధికి ,సేవలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మళ్ళీ గులాబీ జెండా ఎగరాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారుబీఆర్ఎస్ పార్టీకి 50 వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీ హిల్స్. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో మళ్ళీ గులాబీ జెండా ఎగరాలి. కాంగ్రెస్ వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయి. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చుతున్నారు. సీఎం రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడు.



## వంద సీట్లు గెలుస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ సంక్షేమమే ప్రధాన ధ్యే యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమా పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 100 సీట్లు గెలుచి మళ్లీ అధికా రంలోకి వస్తామని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని సీట్లూ కైవసం చేసుకుంటా మని ధీమా వ్యక్తంజేశారు



## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ సాయి నగర్ కాలనీలో 22 సీసీ కెమెరాలను ప్రారంభించారు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని చెప్పవచ్చు. మీ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇవి ఎంతో దోహదపడతాయి. ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు ముందుకు రావాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మొదటి డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టకళ్ల సంతోష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, సురేష్, నరసింహ, భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న.. పారిజాత నర్సింహారెడ్డి

### చిన్నారులను ఆశీర్వదించిన పారిజాత నర్సింహారెడ్డి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ వైబీఆర్ ఫంక్షన్ హాల్ లో బాలాపూర్ కి చెందిన శ్రీలత కుమార్తె యొక్క నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మేకల సంజీవ, ఇక్కే శ్రీనివాస్, ఇక్కే శ్రీశైలం, తుళ్ళ సునీత గౌడ్, జంగయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్లు విడుదల చేసిన పల్నాటి నరేష్ నేత




ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పల్నాటి నరేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవితక్క దీక్షకు బీసీ సమాజం పెద్ద ఎత్తున తరలి రావాలని బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, జాగృతి నాయకులు పల్నాటి నరేష్ నేత కోరారు,ఆగష్టు 4,5,6 తేదీల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క బీసీ బిల్లు సాధన కోసం ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన 72 గంటల నిరాహార దీక్ష పోస్టరను మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో ఆవిష్కరించాం, ఇప్పటికే తెలంగాణ బీసీ సమాజం కవిత ఆధ్వర్యంలో పోరాటం చేయుటకు సిద్ధమైందని, సమస్త తెలంగాణ బీసీ సమాజం పూర్తి కవితక్క కు మద్దతు తెలియచేసారు, తెలంగాణ లోని ఎస్సీ ఎస్టీ ప్రజలు కవిత దీక్ష కు మద్దతు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమం లో బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, శివ యాదవ్, దూస కంటి రవి, శ్రీకాంత్, రవి నాయక్, సాయి యాదవ్, పాల్గొన్నారు

## స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు వై యాదగిరి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో... సీనియర్ జర్నలిస్టు వై యాదగిరి.. తన స్నేహితులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... స్నేహితులంటే ఇలా ఉండాలంటూ మాట్లాడుతూ...స్నేహం అనేది హృదయాల మధ్య కట్టుబడే అద్భుతమైన బంధం. రక్త సంబంధాలు పుట్టుకతో వస్తే, స్నేహం మాత్రం మనసుల మధ్య అనుబంధంతో పుడుతుంది. స్నేహితుడు అంటే మన హాస్యాన్ని,వేదనలు, కన్నీళ్లను, కలలను, భయాలను, క్లిష్ట పరిస్థితులలో అన్నిటినీ పంచుకోగల ఆప్తుడు. జీవిత ప్రయాణంలో సరదా నౌకలా తోడుంటాడు. విజయం సందర్భంలో మన గౌరవాన్ని రెట్టింపు చేస్తూ మురిసిపోతారు, విఫలమైతే మద్దతుగా నిలిచి నీడలా తోడుంటాడు.ఈ రోజుని జ్ఞాపకంగా మన జీవితంలో ప్రకాశింపజేసిన స్నేహితులకు ధన్యవాదాలు. మన బంధం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ.. ఆత్మీయ మిత్రులందరికీ....స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు... సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి

# ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొట్టాలి



స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 03, (మనసాక్షి గొంతుక): బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేసే అసత్యపు ఆరోపణలు, విమర్శలను తిప్పికొట్టాలని, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాలకు చెందిన 106మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 41లక్షల 89వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేసి అనంతరం



మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు బిసి రిజర్వేషన్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వీధి నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. ఒకరు ఇందిరా పార్క్ దగ్గర, మరొకరు కరీంనగర్ లో ధర్నాలు చేస్తున్నారని, అసలు బీజేపీ, బిఆర్ఎస్ లు ఎందుకు ధర్నా చేస్తున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసన సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే దానికి చట్టబద్దత కల్పించకుండా ప్రజలను మభ్యపెట్టడానికి ధర్నాలు చేస్తున్నారని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం బీజేపీకి ఇష్టంలేదని అందుకే ఇలాంటి దివలాకోర్ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. తెలంగాణ బీజేపీ నాయకులకు, బిఆర్ఎస్ పార్టీకి బిసిలపైన ప్రేమ ఉంటే వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిసి రిజర్వేషన్ బిల్లుకు చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపంతో తెలంగాణ అభివృద్ధికి అడ్డు పడుతున్నారని ఆరోపించారు. ప్రతీ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ పటిష్టంగా ఉంటేనే అందరికి అవకాశాలు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజల సహకారంతో రానున్న రోజుల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్త జన్మదినం సందర్భంగా ఆదివారం శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలో టీం గణేష్ అన్న సభ్యుడు మడపతి మణికంఠ ఆధ్వర్యంలో గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నిరుపేదలకు బిర్యానీ రైస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మణికంఠ మాట్లాడుతూ గణేష్ గుప్తా నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో జీవించాలని, మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో తలారి వెంకట్రాం, మడపతి నాగరాజు, శివ శంకర్, మహేందర్, చాకలి మహేష్, చాకలి శివ కుమార్, వెంకట్ రెడ్డి, ప్రశాంత్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బీజేపీ సాయం

మన సాక్షి గొంతుక/కల్వకుర్తినల్లవారిపల్లి గ్రామానికి చెందిన గోపాలదాస్ శ్రీనివాస్ మృతి చెందడంతో, వారి కుటుంబానికి బీజేపీ గ్రామ కమిటీ తరపున 50 కేజీల బియ్యం అందజేశారు.బూత్ అధ్యక్షుడు బాలాగోని శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "గ్రామంలో ఎవరు ఇబ్బందులు ఎదుర్కొన్నా, మేము రాజకీయాలను పక్కన పెట్టి సహాయం అందిస్తాం. గోపాలదాస్ కుటుంబానికి మా వంతు సాయం అందించాము" అన్నారు.సీనియర్ నాయకుడు నరేష్ చారి మాట్లాడుతూ, "సమాజంలో సేవా భావం కొనసాగిస్తాం. ఇలాంటి సందర్భాల్లో అందరూ ముందుకు రావాలి" అన్నారు.మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "ఈ క్లిష్ట సమయంలో బీజేపీ నాయకులు మాకు అండగా నిలిచారు. అందించిన సహాయం మాకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది" అని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాగోని మహేష్ గౌడ్, నాగిళ్ళ జగన్, సిద్ధమోని వెంకటయ్య గౌడ్, నారోజు మహేష్, గోపాలదాస్ గోవర్ధన్ పాల్గొన్నారు.

### సీనియర్ జర్నలిస్ట్ మచ్చ రమేష్ కు

## దేశభక్తి జన్ బెస్ట్ అవార్డు ప్రధానం

ఆగస్టు 3 మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)మండలం సర్వేపల్లి గ్రామానికి చెందిన,మచ్చ రమేష్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అనుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ,ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అభినందించారు.ఈ సందర్భంగా వీరు సంతోషం వ్యక్తం చేశారు.తేనేటి కృష్ణ ప్రసాద్,బాపట్ల ఎంపీ సెంట్రల్ స్పీకర్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు వి.మధుసూదన్ చారి,ఎమ్మెల్సీ మాజీ ఎంపీ వి హనుమంతరావు,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రెస్ అకాడమీ చైర్మన్ సత్యనారాయణ, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ మినగా గోపి పరమేశ్వర్లు న్యాయవాదులు రాజకీయ నాయకులు పలు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఉచిత మెగా వైద్య శిబిరం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్(రమేష్ బాబు) ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాదు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పి లిఖిత, డాక్టర్ జి బ్రిహిత లు సుమారు 100 మంది మహిళలకు బీపీ,షుగర్,గర్భకోశ సంబంధ వ్యాధుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఈ సందర్భంగా మండల కేంద్ర ప్రజలు మాట్లాడుతూ.. హైదరాబాదు కామినేని హాస్పిటల్ వారి సహకారంతో స్త్రీలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడానికి కృషిచేసిన కాంగ్రెస్ మండల నాయకులు గాలి కొండలు(రమేష్ బాబు)కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జల యాదయ్య,షేక్ సయ్యద్ మియా,రావుల సైదులు(పుల్లయ్య)గౌడ్,పోలేపల్లి సైదులు,రావుల కళ్యాణ్ గౌడ్, పాత్రికేయులు వద్దేగోని రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక

సోమవారం 04 ఆగస్ట్ 2025

# మహా సంపర్క్ అభియాన్



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సౌల క్రాంతి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల తయారీలో భాగంగా మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పలు ఇళ్లకు నడిచి భారతీయ జనతా పార్టీ పథకాలను వివరించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులు మండల కేంద్రంలో ఈ కార్యక్రమం ఉంటుందని, ప్రతి బూత్ ఇన్చార్జి లు ఎవరైతే ఉన్నారో వారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెట్టినటువంటి పథకాలను వివరిస్తూ రాబోవు స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని అధిక మెజారిటీతో గెలిపించేలా చేయాలని అన్నారు, రైతుల ఎరువుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని రామగుండంలో 6300 కోట్లతో ఎరువుల ఫ్యాక్టరీకి ఆమోదం తెలిపారు అన్నారు. ప్రతి మనిషికి రేషన్ షాపుల ద్వారా ఆరు కిలోల బియ్యాన్ని అందజేస్తున్నారని, రైతుల పెట్టుబడి అవసరాల్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రెండు లక్షల 50వేల ఇండ్లు సాంక్షన్ జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలతో పాటు ఎంపీ బండి సంజయ్ నిధుల ద్వారా స్థానికంగా జరుగుతున్నటువంటి అభివృద్ధిని ప్రతి ఒక్క ఓటర్లు కు తెలిసేలా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్,ఏళ్ల గిరి,చిట్టినేని శ్రీనివాస్ రావు,మెంగని మహేందర్,బాధ నరేష్,జిల్లెల్ల మల్లేశం,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్,గుండవేణి తిరుపతి, బెదుర ప్రశాంత్, కమిటీగారి పద్మ, మీస శంకర్,పప్పుల శ్రీకాంత్,పున్నం అనిల్,విజయ్, చందు,మీస శ్రీను, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు





## ఆర్యవైశ్య రణభేరి మహాసభకు బయలుదేరిన గుర్రంపోడు మండల ఆర్యవైశ్య నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఆదివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించునున్న ఆర్యవైశ్య రణభేరి మహాసభకు గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చాణక్య ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చాణక్య మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమకు తగిన ప్రాధాన్యం కల్పించాలని వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో తమకు తగిన ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో వైశ్యులకు 25 శాతం సీట్లు కేటాయించాలని విదేశీ విద్య సహాయ నిధిని ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు ప్రభుత్వ సహాయం అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సముద్రాల దైవా దీనం,ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి తేలుకుంట్ల రవికుమార్,సంగిశెట్టి హరికృష్ణ, మంచికంటి సతీష్,మంచికంటి కృష్ణమూర్తి,కోటేష్,దాస శంకర్, వందనపు సత్యనారాయణ, పోలా శ్రీనివాసులు,సోమ బిక్షపతి, దాచేపల్లి శ్రీధర్,రాఘవేంద్ర,ఓరుగంటి పద్మాకర్,జగన్, పోలా లక్ష్మీనారాయణ,లక్ష్మీ నరసింహ, వందనపు లక్ష్మయ్య,పోలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన - కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మంత్రులు



మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ ఆధ్వర్యంలో పాలు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మంత్రుల చేత రామగుండం ఎత్తిపోతల పథకం రేషన్ కార్డుల పంపిణీ ప్రమాద బీమా చెక్కుల పంపిణీ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నిత్య అవసరాలైనటువంటి వాటిని అందించడం జరిగిందని దీనిలో భాగంగానే రామగుండం ఎత్తిపోతల పథకం మొత్తం అంచనా రూపాయలు75.742 కోట్లు, ఆయకట్టు స్థిరీకరణ 13. 396 ఎకరాలకు సాగునందించే విధంగా స్థిరీకరణ చేయడం జరిగిందని అలాగే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు చివరన ఉన్న చిన్న, సన్నకారు రైతుల భూములు, ఎల్లంపల్లి ప్రాజెక్టు పక్కన ఉన్నందున సాగునీటికి శాశ్వత పరిష్కారం కోరడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం జీవోఆర్ టీ నెంబర్ 126 ను తేదీ 16 2018 ద్వారా రామగుండం ఎత్తిపోతల పథకం నాకు రూపాయలు 75.74 కోట్ల కు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని ఈ పథకం ద్వారా రామగుండం నియోజకవర్గం పరిధిలోని చిన్న నీటిపారుదల చెరువులతో సహా ఎస్ ఆర్ ఎస్ పి 17 డి83 చివర ఆయకట్టు స్థిరీకరించడానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోయడం జరుగుతుంది రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా ప్రయోజనం పొందు గ్రామాలు అంతర్గాం ఆకనపల్లి మద్దిరాల మురుమూరు ఇసంపేట కొట్టాల ఎల్లంపల్లి బ్రాహ్మణపల్లి ఎక్లాస్పూర్ గోలివాడ సోమనపల్లి కుక్కల గూడూరు పొట్యూరు మొత్తం ఆయకట్టు 12 50 ఎకరాలకు నీరు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది రామగుండం ఎత్తిపోతల పథకం 27 ఇల్లు ద్వారా పంప్ హౌస్ స్థానం హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ డి పంప్ హౌస్ సమీపంలోని మురుమూరు పంప్ హౌస్ స్థానం విడుదల చేసే ఛానల్ స్థానం ఆకనపల్లి పంపుల సంఖ్య టూ నంబర్స్ పైప్ లైన్ పొడవు 5.60 కిలోమీటర్స్ పైప్ లైన్ వ్యాసం 2.0 మీటర్ ఒకే వరుసలో మొత్తం 5.05 ఫ్యూమిక్స్ 2.0=10 నీటిని లిఫ్ట్ చేయు ఎత్తు 42 మీటర్లు దీనికి విద్యుత్ అవసరం రెండు ఇంటూ 1.55 = 3.10 మైదా వార్సు మొత్తం పంపింగ్ రోజుల సంఖ్య 180 రోజులు పని చేస్తుందని రామగుండం ఎత్తిపోతల పథకం 17 ద్వారా పంప్ హౌస్ స్థానం కుక్కల గూడూరు ప్యాకేజీ ఆరు ఇంటెక్ గ్రావిటీ కెనాల్ దగ్గర దీనిని బండల వాగు ట్యాంకు నుండి విడుదల చేయడం జరుగుతుందని దీనికి పంపల సంఖ్య టూ నంబర్స్ పైప్ లైన్ పొడవు 4.375 కిలోమీటర్లు పైప్ లైన్ వ్యాసం 0.17 మీటర్ ఒకే వరుస మొత్తం విడుదల అయ్యేది 0.5 క్యూ మెట్రిక్స్ 2లి8.82 క్యూ6 ఇస్ ఈక్వల్ టు 17.65 క్యూ6 నీటిని 51 మీటర్ల ఎత్తు నుండి విడుదల చేయడం జరుగుతుందని దీనికి విద్యుత్ అవసరం రెండు ఇంటు 180=360 ఉపయోగపడుతుందని దీనికి పంపింగ్ 180 రోజులు పనిచేస్తుందని రాబోయే కాలంలో రామగుండం నియోజకవర్గం లోని ప్రజలకు మరెన్నో ప్రభుత్వ పథకాలను తెచ్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా అన్ని సంక్షేమ పథకాలను తప్పకుండా అందించడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు విజయ రమణారావు, సత్యం సంబంధిత ప్రభుత్వ అధికారులు ,పోలీసు అధికారులు, ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కొంపెల్లి బిక్షపతి పదవి విరమణ సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కొంపల్లి బిక్షపతి పదవి విరమణ సన్మాన సభ నల్లగొండలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘనాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు శాలువాలతో పూలబోకిలతో ఘనంగా సత్కరించారు ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బంధుమిత్రులు పాల్గొన్నారు



## పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి...

**నెలలు గడుస్తున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే, మండల విద్యాశాఖ అధికారులు... తీవ్ర ఇబ్బంది పడుతున్న నిరుపేద విద్యార్థులు...**

**జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వెల్తూరి నగేష్...**

మన సాక్షి గొంతుక/ తోరూర్ ఆగస్టు 3.పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ కూలి పోయి నెల రోజులు దాటినా కూడా స్పందించని స్థానిక ఎమ్మెల్యే యశస్విన్ రెడ్డి ,మండల విద్యాశాఖ అధికారులు ఒక ప్రైమరీ స్కూల్ గోడ నిర్మించడానికి కూడా ముందుకు రాని అధికారులు విద్యాలయాలు ఎలా నడుపుతారు చిన్న పిల్లలు విద్యను అభ్యసించే విద్యాలయాన్ని పట్టించుకోని ఈ అధికారులు అవసరమా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచార మాధ్యమాల్లో విద్యకు మేము మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఇది ప్రజాపాలనని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పే రోజులు తప్పకుండా వస్తాయని పేద మధ్యతరగతి పిల్లలు చదివే విద్యాలయాన్ని ఇంత నిర్లక్ష్యం వహించే అధికారులను వెంటనే తొలగించాని ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్, స్థానికులు డిమాండ్ చేశారు.

## పంచాయతీ సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 3 హైదరాబాద్ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జిల్లా మహాసభ టీఎన్జీవోస్ కార్యాలయంలో అలంకార్ లో జరిగినది మాహసభల సందర్భంగా వేయి స్తంభాల గుడి నుండి టీఎన్జీవోస్ భవన్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న ఆవిష్కరించారు ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ లు హాజరై మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతినిత్యం గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్తు నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రభుత్వ పథకాలలో సహకారం అనేక కార్యక్రమాలలో పాల్గొంటూన్న మరియు డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితులలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం "మట్టి పర్పస్ వర్కర్ విధానం" పేరుతో చాలా ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్రంలో అనేక జిల్లాలో ట్రాక్టర్ మరణాలు విద్యుత్ స్తంభాల పనుల నిర్వహణలో నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేక కార్మికులు చనిపోయారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారము,పండుగ సెలవులు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఈ మల్టీ పర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వానికి అనేకమార్లు చెప్పిన పెడచెవిన పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాల నిరసిస్తూ రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. జిల్లాలో ఆన్లైన్లో పేర్లు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.తక్షణమే ప్రస్తుతం కొనసాగుతున్న సిబ్బందిని ఆన్లైన్లో పేరునమోదు చేయాలని,పాత కేటగిరీలను పునరుద్ధరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని అర్హులైన పంచాయతీ సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకాశం కల్పించాలని ట్రాక్టర్ నిర్వహణ చేస్తున్న పంచాయతీ సిబ్బందికి గ్రామపంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని ప్రమాదంలో మరణించిన కార్మికులకు ప్రస్తుత ఇస్తున్న పదివేల రూపాయలు 30 వేల రూపాయలకు పెంచాలని సంవత్సరానికి మూడు జతుల యూనిఫాంలు సరిపడా చెప్పులు సబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని, ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమని అందుకు జిల్లాలోని కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శి గబ్బెట. యాకయ్య, నాయకులు బండ సాంబయ్య భోగం రమేష్ సుఖేందర్ గారి కుమారస్వామి సుశీల కొత్తూరు ఏసేబు సుందర్ రూప పుల్ల రమేష్ కొడపాక రాజేష్ గుడ్డెం చిరంజీవి మునగాల శ్రీనివాస్ బరిగల పూల మాదాసి శోభ తదితరులు పాల్గొన్నారు.





# గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందు ఉండాలి...

మన సాక్షి గొంతుక /తొర్రూరు ఆగస్టు 03. గొల్ల కురుమలు సంఘటితమై రాజకీయ ఆర్థిక రంగాలలో ముందుండాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ కోరారు. ఆదివారం తొర్రూర్ మండలంలోని వెలికట్ట గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ సభ్యత్వ నమోదును గ్రామ పెద్ద గొల్ల పోసాని రాములు సొసైటీ అధ్యక్షులు నక్క కొమురెల్లి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి ఇటీవల బ్లూ టంగ్ వ్యాక్సిన్ (నీలి నాలుక) ఉచితంగా వేస్తున్నారని గొర్ల కాపర్లు పశు వైద్యంతో మాట్లాడి వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. నేటి గొల్ల కురుమ యువత సంఘటితమై రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని.... గొల్ల కురుమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు కూడా సిద్ధం కావాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం గొర్ల కాపరుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో హక్కులను సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, వెలికట్ట గ్రామ యాదవులు యువకులు గొర్ల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.



# మానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండలం మానాల గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ జెండాను కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో పార్టీ బలోపేతం కోసం మండలంలోని అన్ని స్థానాలు గెలవడం లక్ష్యంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, సింగల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ఎడిపల్లి మల్లయ్య,మరాటి బుచ్చిరెడ్డి , శంకర్ గౌడ్ ,శ్రావణ్ ,గంగారం, ముత్తయ్య, మ్యాక లక్ష్మణ్, నరసింహారెడ్డి, గుర్రం వెంకన్న,, దిండు ప్రవీణ్, హనుమంతు, ఎండి ఇమామ్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 03, (మనసాక్షి గొంతుక) : కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొటలపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూరు మండల రైతుల కష్టాలను మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విన్నవించిన వెంటనే స్పందించి, మండలంలోని చెరువులు, కుంటలలోకి సాగునీటిని విడుదల చేయడంతో ఆదివారం పల్లగుట్టలో కడియం శ్రీహరి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. చిల్పూరు మండలంలోని ఫతేపూర్, కృష్ణాజి గూడెం, పల్లగుట్ట, చిల్పూర్ చెరువులు, సౌట కుంట, ఇప్పల కుంట, పాత చెరువు, కొత్త చెరువు, రాములకుంట, పుట్టలకుంట, నాగులకుంట, బర్రెలకుంట, ఊర కుంట, బామన్ల కుంట, చింతల చెరువులను నీటితో నింపినట్లు తెలిపారు. రైతుల బాధలను అర్థం చేసుకొని చెరువులు నింపడానికి తన వంతు కృషిచేసి రైతుల కన్నీరు తుడిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నేతలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలానికి లిఫ్ట్ ఈరిగేషన్ మంజూర్ చేయాలి ఎమ్మెల్లే రాజ్ ఠాకూర్



మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా. రామగుండం నియోజకవర్గం.అంతర్గం మండలానికి ఎస్సారెస్పీ కలవలు చెరువులు అదేవిదంగా బండలవాగు 8కింద కలవలు పునరుద్దరించాలని కోరిన ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం 1లి800 విద్యుత్ పవర్ ప్లాంట్ త్వరలో ప్రారంభించాలని కోరారురామగుండం నియోజకవర్గ నికి 20 వేల మెట్రిక్ టన్ లు మంజూరు చేశారు మరో 20 వేల మెట్రిక్ టన్ను మంజూరు చేయాలనీ కోరిన ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాలకుర్తి అంతర్గం మండలాల్లో పరిశ్రమిక పార్కులు ఏర్పాటు చేయాలనీ కోరిన ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునెలా ప్రాజెక్టుల నిర్మాణం..... రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిబనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాంతుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరాపత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిరామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషిరామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునెలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు.

# అక్రమంగా మా భూమిని ఆక్రమించి మాపై దాడులు చేస్తున్నారు.



తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్అక్రమంగా మా భూమిని ఆక్రమించుకొని మాపై దాడులు చేస్తుండగా న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటే అధికారులు మమ్మల్ని బెదిరిస్తున్నారని బోడ రాందాస్ బోడ హైమావతి అనే దంపతులు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేకల తండా గ్రామ నివాసి బోడా రాందాస్ హైమా దంపతులు వృత్తి వ్యవసాయదారుడు వీరికి పాతర్లపాడు రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 439/3 లో వ్యవసాయ భూమి కలదు ఇట్టి భూమిని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మా భూమి పైకి అక్రమంగా వచ్చుచుండగా మేము ఖమ్మం కోర్టులో 2022 సంవత్సరంలో దావా వేసినాము కోర్టు మా భూమి రికార్డులు పరిశీలించి సీరియల్ నెంబర్1487/2022 ద్వారా మాకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినారు. అప్పటినుండి ఆ భూమి మా స్వాధీనంలో ఉన్నది. అప్పటినుండి మాపై కక్ష పెంచుకున్న సదరు వ్యక్తి మమ్ములను ఏదో విధంగా హింస పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నాడు. అప్పటినుండి మేము పోలీసులను, మండల రెవెన్యూ తాసిల్దార్, సంప్రదించినాము అయినా మాకు ఎలాంటి న్యాయం జరగకపోగా మార్గమధ్యలో మేము ఆటోలో ఖమ్మంలో వెళుతున్న క్రమంలో వేరే గ్రామాల నుంచి కొంత మంది వ్యక్తులను తీసుకొచ్చి మాపై దాడి చేయడం జరిగింది. అదే క్రమంలో మా చేను వద్దకు జెసిబి ని తీసుకెళ్లి చేను చుట్టూ ఉన్న చెట్లను కూడా బాగు చేయడం జరిగింది మాకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్కు రాగా మహిళని అని కూడా చూడకుండా ఎస్సై మాతో దురుసుగా ప్రవర్తించిందని బాధితురాలు తెలపడం జరిగింది. మండల తాసిల్దారు నాకు ఫోన్ చేసి మీరు మండల్ ఆఫీస్ కి వచ్చి సెటిల్ చేసుకోకపోతే హట్యా నాయక్ నేను భూమి పట్టా చేస్తానని నన్ను ఫోన్ లో బెదిరించడం జరిగిందని బాధితురాలు చెప్పడం జరిగింది . నా భూమి నాకు రాకుండా చేస్తూ నా భూమి పైకి నన్ను వెళ్ళనీయకుండా చేస్తూ రౌడీలతో మాపై దాడి చేస్తూ మా కోర్టులో ఉన్న మాభూమిని అక్రమంగా ఆక్రమించుకొని మాపై పలుదపాలుగా దాడులుగా దాడులకు దిగుతూ మమ్ములను వేధిస్తున్నారని మాకు ఎక్కడ న్యాయం జరగకపోగా మీడియాను ఆశ్రయించవలసి వచ్చిందని బాధితురాలు బోడ హేమ తమ ఆవేదనను వ్యక్తం చేశారు,

# ప్రభుత్వ ఆసుపత్రిని లో ఆర్టిఐ కమిషనర్. పి వి శ్రీనివాస్. తనిఖీలు



తిరుమలాయపాలెం. మన సాక్షి గొంతుక న్యూస్ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ అన్నారు.. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఆర్టిఐ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆస్పత్రి సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది, ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రి అయినప్పటికీ మౌలిక సదుపాయాల విషయంలో లోపాలు ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆయన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అమలు చేయాల్సిన విషయాలు కూడా వారి దృష్టికి తీసుకొచ్చారని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్ట ద్వారా అమలు చేయవలసిన 15 అంశాలను ఆసుపత్రిలో చార్ట్ పై ప్రదర్శించాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం వారికి కావలసిన సమాచారం అందించాలని ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశారు. వారి దగ్గరికి రెండు ఆర్టిఐ ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని వారికి సమాచారం ఇచ్చామని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారన్నారు.ప్రజలకు సకాలంలో సమాచారం అందేలా చూడటానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు.

# హమాలీ సంఘం అధ్యక్షుడిగా చిట్టవేని లక్ష్మణ్ జనరల్ సెక్రటరీగా రామచందర్




మనసాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, ఆగస్టు 03. మంచిర్యాల హమాలీ కార్మికుల సంఘం ఎన్నికలు శనివారం విజయవంతంగా పూర్తయ్యాయి. హమాలీ సంఘం గౌరవ అధ్యక్షులు పూదరి తిరుపతి ఆధ్వర్యంలో బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్ష పదవికి చిట్టవేణి లక్ష్మణ్, షేర్ శంకర్ పోటీపడ్డారు. 103 ఓట్ల మెజారిటీతో చిట్టవేణి లక్ష్మణ్ విజయం సాధించారు. జనరల్ సెక్రటరీ పదవికి బోడకుంట రామచందర్, బియ్యాల శ్రీహరి, సైధం శ్రీను పోటీలో నిలిచారు. 198 ఓట్ల మెజారిటీతో బోడకుంట రామచందర్ గెలుపొందారు.గెలిచిన అభ్యర్థులు మాట్లాడుతూ... హమాలీ కార్మికుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, గౌరవ అధ్యక్షుడు పూదరి తిరుపతి సహాయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పూదరి తిరుపతి మాట్లాడుతూ హమాలీల కోసం లేబర్ కార్డులు ఇప్పించడం, సంఘ భవనం కోసం స్థల కేటాయింపు, సరైన రేట్ల అమలులో ఎమ్మెల్యే పాత్ర కీలకమని గుర్తు చేశారు. కార్మికుల హక్కులుసంక్షేమం కోసం కొత్త నాయకత్వం మరింత బలంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## అక్రమ అరెస్టులకు సహించేది లేదు

## - బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని// పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులను, పార్టీ సంబంధిత రాజా మాజీ సర్పంచ్ లను అక్రమ అరెస్టు చేయడం జరిగింది .ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మంత్రుల పర్యటన సందర్భంగా మా పార్టీ నాయకులను అక్రమ అరెస్టు చేసి సంబంధిత స్టేషన్కు కాకుండా ఇతర స్టేషనులకు పంపించి అక్కడ మాకు ఎలాంటి చాయలు గాని, తిండి గాని లేకుండా మమ్మల్ని పస్తులు ఉంచడం అలాగే మమ్మల్ని మధ్యాహ్నం టైంలో స్టేషన్ నుండి వదిలివేసి మీరు ఇంటికి వెళ్ళమని కనీసం మమ్మల్ని ఇంటి వద్దకు పంపమని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడగమని లేకుంటే మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పగానే మేము కాలినడకలో మా ఇండ్ల వద్దకు రావడం జరిగింది .కనీసం ఖైదీలకు ప్రతిరోజు టైం కు ఛాయలు, టిఫిన్స్, అన్నం అందించేవారు మాకు అందించకపోవడం పోవడం జరిగింది. అలాంటిది మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేసి కనీసం ఒక ఖైదీల లాగ కూడా చూడకుండా మమ్మల్ని ఇలా అవమానపరచడం తీవ్రంగా ఖండిస్తూ ఇక మీదట ఇలాంటి అక్రమ అరెస్టులు చేసి ఇలా ఇబ్బందులకు గురి చేస్తే ముందు ముందు ఊరుకునేది లేదని, ఒక ప్రజా ప్రతి నిధులను అనే విలువ లేకుండా మమ్మల్ని ఇలా అవమానపరచుడు సరైనది కాదని ఇక ముందట ఇలాంటి అవమానాలు చేసినట్లయితే ముందు ముందు నిరాహార దీక్షలు చేపట్టక తప్పదని తాజా మాజీ సర్పంచ్ లు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధరణి రాజేష్, మెరుగు పోచం ధర్మాజీ కృష్ణ తుంగ పిండి సతీష్ కొల్లూరు సతీష్ , నిమ్మ రాజుల రవి, ఒల్లేపు మల్లేష్



## కాంగ్రెస్ పాలనలో మార్పు రాలే బతుకులు మారాలే

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,దబ్బగుంటపల్లి గ్రామం,రాష్ట్ర బిజెపి పార్టీలో చేపడుతున్న మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని దబ్బ గుంటపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ 10 సంవత్సరాల చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు మరియు మాజీ మంత్రివర్యులు గుండె విజయ రామారావు హాజరై వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందని అన్నారు. అలాగే పోయిన టిఆర్ఎస్ 10 సంవత్సరాల అరాచక పాలనను కాంగ్రెస్ పార్టీ కూడా కొనసాగింపుగా సాగిస్తుందని అన్నారు. నెరవేర్చని హామీలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు మరియు, అనగారి వర్గాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు ఇవ్వడం దారుణమని అన్నారు. అలాగే 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. నరేంద్ర మోడీ తీసుకొస్తున్న ప్రతి పథకాన్ని గడపగడపన వెళ్లి ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేశిదర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా నాయకులు పరమేశ్వర్ రెడ్డి, ఉమరని నవిన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షుడు చక్రపాణి, రమేష్ మరియు దబ్బ గుంటపల్లి బూత్ అధ్యక్షులు కనక రెడ్డి, మరియు నాయకులు పరమేశ్వర్ రెడ్డి, రమేష్,నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం లక్ష్మీదేవి గూడెం వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న కూర పౌర్ణమి (16) మృతి చెందారు. నల్గొండ నుంచి గుర్రంపొడుకు స్కూటీ పై వస్తున్న కూర రాధ ఆమె కూతురు కూర పౌర్ణమిని ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో వెనక కూర్చున్న పౌర్ణమి తీవ్ర గాయాల తో అక్కడికక్కడే మృతి చెందింది. పౌర్ణమి నల్గొండలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్సై పసుపులేటి మధు తెలిపారు

## ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ ఇండ్లు....

### ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని చిన్న రామ చర్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిన్నరామచర్ల గ్రామంలో లబ్ధిదారులు ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అర్హులైన పేద వారందరికీ ఇండ్లు మంజూరు చేయించారని, వారి నాయకత్వంలో జనగామ నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ప్రజలను నట్టేట ముంచిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఇందిరమ్మ ఇల్లు ఇస్తే వారి ఎమ్మెల్యే కష్టపడి ఇల్లు తెచ్చినట్టుగా వారి గవర్నమెంట్లు ఇచ్చినట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని వారికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పే సమయం వచ్చిందని తెలియజేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పథకాలు వారికి నేరుగా అంది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు జై కొడుతున్నారని, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ పెనింటి బాపురెడ్డి కావ్య శ్రీ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు కళ్లెం రమేష్ కమిటీ నంబర్లు కొత్త కావ్య కాసాల కరుణాకర్ కుర్మా రామ్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నూనె ముంతల బాపు గౌడ్ యావళ్ల అంజన్ కుమార్ తదితులు పాల్గొన్నారు.



## ఈనెల 8న మధిరకు మంద కృష్ణ మాదిగ రాక

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర విచ్చేయుచున్న మందకృష్ణ మాదిగ ఈనెల 8వ తారీకు పర్యటనను విజయవంతం చేయడం కోసం ఎర్రుపాలెం మండలం అన్ని పార్టీల మాదిగ పెద్దలతో సమావేశమైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోరపాటి ప్రభాకర్ మాదిగ, కూరపాటి సునీల్ మాదిగ, మరియు ఈ కార్యక్రమంలో కోటా రాంబాబు,దోమందుల శామ్యూల్,బొబ్బిలపాటి బాబురావు,మేకల రమేష్,గద్దల శ్రీనివాసరావు,సక్కుర్తి ముత్యాల రావు,జిల్లేపల్లి బాబురావు,బొబ్బిళ్ళపాటి క్రిస్టోఫర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మార్పు రాలే... ప్రజల బతుకులు మారలే..



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో తాటి పల్లి గ్రామంలో గడప గడపకు బిజెపి పార్టీ కరపత్రం పంపిణీ.బిజెపి పార్టీ రానున్న స్థానిక సంస్థల జెడ్పిటిసి మరియు ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల దిశగా పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రానికి మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏ విధంగా నిధులను ఇచ్చి ప్రజల సమస్యలను సహకార దిశగా ముందుకు వెళ్ళిందో మల్యాల మండలంలోని తాటిపెల్లి గ్రామంలో ప్రతి పల్లెకు ప్రతి గడపగడపకు ప్రజల వద్దకు స్టిక్కర్ మరియు కరపత్రాన్ని తీసుకువెళ్లి ఈ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బిజెపి పాత్రను ప్రజలకు తెలియజేయాలని మరియు అధికారంలో లేనప్పుడే ప్రజల కోసం ఈ విధమైనటువంటి ఇన్ని అభివృద్ధి పనులు చేస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలను తీరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చగలిగేటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కేవలం బిజెపి పార్టీ పక్షాన ఉంటారని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి 100కు 100% రానున్నదని అన్నారు. బిజెపికి మద్దతు ఇచ్చేవారు 9240015366 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల నరసింహ చారి. కనపర్తి భూమేశ్వర్. పిల్లి రాజశేఖర్. సందీప్. బాలే గంగాస్వామి. ఆడెపు శ్రీకాంత్. కంచర్ల రాజేందర్. రాచర్ల అనిల్. వర్షిత్. దినేష్. రాజు. తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం నియోజకవర్గం

మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని//మీనాక్షి నటరాజన్ సి డబ్లు సి మెంబర్ ఏ ఐ సి సి జనరల్ సెక్రటరీ ఈరోజు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న “జనహిత” పాదయాత్రలో గ మంత్రి సీతక్క టీ పి సి సి అధ్యక్షులు బి మహేశ్ గౌడ్ గారితో కలిసి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే పాల్గొన్నారులి నియోజకవర్గంలో ఈరోజు ఐదుగురు మంత్రులచే జరిగిన ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ సభ దానివల్ల ప్రజలకు జరిగే మంచి(హితం) గురించి వివరించి అనంతరం నియోజకవర్గ కర్షకుల పక్షాన వారికి “నాగలి”అందించి పాదయాత్ర సమన్వయ కమిటీ కన్వీనర్ హోదాలో పాల్గొనడం జరిగినది ఎమ్మెల్యే వెంట నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

## బి.సి.ల అస్తిత్వ చైతన్యం కోసమే ఊరూరా జెండా ఆవిష్కరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బి.సి.ల రాజ్యాధికారమే లక్ష్యంగా ఆవిర్భవించి ఆ దిశలో ముందుకు సాగుతున్న మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో బిసి ల చైతన్యం లక్ష్యంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టినట్లు మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కటకం నర్సింగరావు అన్నారు.ఆగస్టు 3 ఆదివారం రోజున ఉద్యమాల గడ్డ జనగామ జిల్లా కేంద్రం చౌరస్తా లో ఆయన సాధన సమితి జెండా ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో జి.క్రిష్ణ,బొమ్మగాని అనిల్ గౌడ్,బైరు బాబు,చంద్రయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.తొలుత భారత రాజ్యాంగ నిర్మాత బహుజనుల ఆరాధ్య నాయకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బిసి నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.



ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్,రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో జనగామ జిల్లా ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి105 హైదరాబాదులో జరిగిన సెకండ్ క్యాబినెట్ సమావేశము లో వాసవి క్లబ్ గెలక్సీ జనగామ ప్రమాణ స్వీకార మహోత్సవం గవర్నర్ ఇరుకుల ప్రదీప్ కుమార్ చే ప్రమాణస్వీకారం మహోత్సవం చేయించడం జరిగింది.ప్రెసిడెంట్ తాడూరీ సంతోష్ రాజు, సెక్రటరీ రామినీ ఈశ్వర్,ట్రెజరర్ ఉప్పు గళ్ళ సోమేశ్,రీజియన్ చైర్మన్ గద రాజేష్,జనగామ జోన్ చైర్మన బుస సిద్దేశ్వర ప్రమాణస్వీకారం మహోత్సవం చేయించడం జరిగింది.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

### బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ: అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి అవార్డుల ప్రధానోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.హనుమకొండ గోపాలపూర్ లోని వెలాసిటీ జూనియర్ కాలేజీ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం పాల్గొన్నారు.అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిజిస్టార్ రామచంద్రం వివిధ రంగాల్లో సేవ చేసి బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ అవార్డు పొందినవారికి అవార్డు లు ప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక,సామాజిక అంతరాలు లేనిది స్నేహం అని చిన్నతనంలో తన చదువుకునే రోజుల్లో సైతం స్నేహితుల ఆర్థిక సాయంతోనే ఉన్నత విద్య ప్రవేశం పొందినట్లుగా గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేసిన కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు.కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్స్ పంతంగి భాస్కర్,వెలాసిటీ కరస్పాండెంట్ పొన్నం రాజు, బోనాల రమేష్,వి.మధు,తాళ్ళ రవీందర్,పులి రంజిత్ గౌడ్, రాచమల్ల రాజేందర్,గోళ్ల నరేందర్, లోకుల రఘుపతి,పద్మ,టి.రజనీ, నళిని ప్రియ,వెలంగిని,సోమ నరసయ్య,శ్రీధర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి, పులిపాక హరికృష్ణ,రాజు, అచ్చునూరి కిషన్,దుండిగల్ యాదగిరి,బోడ రంజిత్, ప్రభాకర్, గోనెల విజయేందర్,రాజకుమార్, నటరాజ్,నరేష్,వినోద్,రవి, చరణ్, రవికుమార్,సతీష్,మహమ్మద్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.